తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
19 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 74
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# తరంగాలు ఎఫెక్ట్..

- వర్ధన్నపేటలో కృష్ణ నకిలీ లీలలు కథనానికి స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు....
- జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ ఆదేశాలతో తనిఖీ...
- మెడికల్ ల్యాబ్ అనధికారికంగా నిర్వహిస్తున్నారని గుర్తింపు...
- పోలీసుల సమక్షంలో ల్యాబ్ సీజ్ చేసిన డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు...
- ప్రభుత్వ అనుమతులు లేకుండా ల్యాబ్లు,క్లినిక్లు, హాస్పటల్లు నిర్వహించోద్దు...
- ఆర్ఎంపీలు డాక్టర్ అని పెట్టుకోవద్దు....
- ప్రధమ చికిత్స మాత్రమే చేయాలి...
- తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయి...
- నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు...
- డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు...


వర్ధన్నపేటలో కృష్ణ .......
నకిలీ లీలలు

తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట

నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ ల్యాబ్ నిర్వహిస్తున్నారని తరంగాలు జాతీయ దినపత్రికలో వెలువడిన వార్త కథనానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించారు. ఆదివారం డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని డయాగ్నస్టిక్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కృష్ణంరాజు అనే వ్యక్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనుమతి

-మిగతా 2 లో



## హత్యాచారం కేసులో కదలిక..

- కోల్‌కతా ఘటనను సుమోటోగా
- స్వీకరించిన సుప్రీం..రేపు విచారణ
- బీజేపీ మాజీ ఎంపీకి పోలీసుల సమన్లు
- వర్షంలోనూ ఆందోళనలు..మూడోరోజూ సీబీఐ విచారణ

**న్యూఢిల్లీ:**
కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై సుప్రీంకోర్టు ఆదివారం స్పందించింది. ఈ ఉదంతాన్ని సుమోటోగా స్వీకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ దీనిపై మంగళవారం విచారణ జరుపుతుంది. కోల్‌కతా ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దేశవ్యాప్తంగా 24 గంటల బంద్ పాటించింది. ఇదిలావుండగా ఘటన జరిగిన కోల్‌కతా ఆర్జీ కార్ వైద్య కళాశాల ఆస్పత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను సీబీఐ అధికారులు వరుసగా మూడో రోజు ప్రశ్నించారు. ఘోష్ కాల్ రికార్డులు సేకరించేందుకు సీబీఐ ప్రయత్నిస్తోంది.

-మిగతా 2 లో

## బ్రెజిల్‌లో ట్విటర్ మూసివేత



**బ్రెజిల్** బ్రెజిల్ లో తమ కార్యకలాపాలను వెంటనే ఆపేస్తున్నట్లు ట్విటర్ ప్రకటించింది. ఆ దేశ ప్రధాన న్యాయమూర్తి అలెగ్జాండ్రె డీ మొరేస్ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది. 'అక్కడ మా హక్కులు, బాధ్యతల విషయంలో తను విధించిన సెన్సార్‌షిప్ పాటించాల్సిందేనని ఆయన బెదిరించారు. తను చెప్పినట్లు చేయకుంటే మా ప్రతినిధిని అరెస్టు చేయిస్తామన్నారు. సిబ్బంది భద్రత కోసం దేశంలో ట్విటర్ మూసేస్తున్నాం' అని స్పష్టం చేసింది.

-మిగతా 2 లో




## రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ

- సీఎల్పీ ఆమోదం
- నేటి ఉదయం 11 గంటలకు నామినేషన్

-హైదరాబాద్
రాష్ట్రం నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ శాసనసభా పక్షం (సీఎల్పీ) ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధిష్టానానికి ధన్యవాదాలు తెలుపుతూ సీఎల్పీ తీర్మానం చేసింది. ఆదివారం గచ్చిబౌలిలోని షెర్టాన్ హౌటల్‌లో సాయంత్రం

-మిగతా 2 లో

## హైదరాబాద్ అభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎనలేనిది



- కాంగ్రెస్‌కు అధికారంలోకి రావడంలో బోసురాజు క్రియాశీల పాత్ర
- రాబోయే ఎన్నికల్లో క్షత్రియులకు టికెట్లు ఇస్తాం
- క్షత్రియ సేవా సమితి అభినందన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,**
హైదరాబాద్ సర్వతోముఖాభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎనలేనిదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాజులకు శ్రమ, పట్టుదల ఎక్కువని, వారు ఏ రంగంలోనైనా రాణిస్తారని కొనియాడారు.

-మిగతా 2 లో

# తరంగాలు ఎఫెక్ట్......







(మొదటి తరువాయి)

తీసుకోకుండా గత నాలుగు సంవత్సరాలుగా అన్ని రకాల పరీక్షలు చేస్తున్నాడని గుర్తించారు. అనంతరం వర్ధన్నపేట పోలీసులకు సమాచారం అందించి వారి సమక్షంలో దయాగ్నస్టిక్ సెంటర్ ను సీజ్ చేసి, కృష్ణంరాజు భార్యకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ ల్యాబ్ నిర్వహిస్తున్నారని తరంగాలు దినపత్రికలో వార్త కథనాలు ప్రచురితమయ్యాయి.దింతో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ ఆదేశాల మేరకు కృష్ణ దయాగ్నస్టిక్ సెంటర్ ను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో గత నాలుగు సంవత్సరాలుగా అనధికారికంగా ల్యాబ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించి సీజ్ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో ఎవరైనా అనుమతులు లేకుండా ల్యాబ్లు, క్లినిక్స్, హాస్పిటల్లు నిర్వహిస్తే వారి పైన చట్టరీత్యా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా గ్రామాలలో ఆర్ఎంపీలు డాక్టర్ అని పెట్టుకోవద్దని,ఎలాంటి లెటర్ ఫ్యాడ్లు ఉండకూడదని,ప్రధమ చికిత్స కేంద్రాలు అని మాత్రమే పెట్టుకోవాలని, ప్రధమ చికిత్సలు మాత్రమే చేయాలని అన్నారు.వీటిని ఎవరైనా అధిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ అశోక్, హోంగార్డు సోమ్లా,వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## హత్యాచారం కేసులో కదలిక..




(మొదటి తరువాయి)

ఆయనను శనివారం సుమారు 13 గంటల పాటు విచారించిన సీబీఐ, ఆదివారం కూడా ప్రశ్నించింది. లైంగికదాడి, హత్యకు గురైన మహిళా వైద్యురాలిపై వదంతులు వ్యాపింపజేసినందుకు, ఆమె గుర్తింపును బయటపెట్టినందుకు కోల్‌కతా పోలీసులు బీజేపీ మాజీ ఎంపీ లాకెట్ ఛటర్జీకి, మరో ఇద్దరు ప్రముఖ వైద్యులకు సమన్లు జారీ చేశారు. ఈ ఘటనకు సంబంధించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన మరో 57 మందికి కూడా సమన్లు జారీ అయ్యాయి. కాగా 42 మంది సీనియర్ వైద్యులను బదిలీ చేస్తూ ఇచ్చిన ఆదేశాలను బెంగాల్ ప్రభుత్వం రద్దు చేసింది. నిరసన తెలుపుతున్న వైద్యుల నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

### ఆదివారం కొనసాగిన ఆందోళన

ఆర్‌జీ కర్ మెడికల్‌లో హత్యాచారానికి గురైన మహిళా వైద్యురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగించారు.వర్షంలోనూ పోస్టర్లు, బ్యానర్లతో ప్రదర్శనలు నిర్వహించారు. పశ్చిమ బెంగాల్‌లో వరుసగా పదో రోజైన ఆదివారం కూడా హెల్త్‌కేర్ సేవలు నిలిచిపోయాయి. "మేం ఆరోగ్య సంరక్షణ సేవలను ప్రభావితం చేయడం కోసం కాదు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను మేము అర్థం చేసుకోగలము, అయితే డ్యూటీ డాక్టర పైనే హత్యాచారం జరిగితే..మాకు రక్షణ ఎవరని వైద్యులు ప్రశ్నిస్తున్నారు. మా సోదరికి న్యాయం జరిగే వరకు నిరసన కొనసాగుతుంది. అని వారు తెలిపారు. నిందితులను వీలైనంత త్వరగా శిక్షించా లని, బాధితురాలి పోస్ట్‌మార్టం నివేదికను బహిర్గతం చేయాలని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.

### మూడో రోజూ సీబీఐ విచారణ..

హత్యాచారం కేసులో విచారణకు సంబంధించి వరుసగా మూడో రోజు విచారణ నిమిత్తం తమ ముందు హాజరుకావాల్సిందిగా రాష్ట్ర ఆధీనంలోని ఆర్‌జీ కర్ మెడికల్ అండ్ కాలేజ్ అండ్ హాస్పిటల్ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను సీబీఐ అధికారులు కోరారు. దాదాపు 13 గంటల పాటు విచారణ జరిపాక.. ఘోష్‌ను ఆదివారం ఉదయం మళ్లీ విచారణకు పిలిపించారు. డాక్టర్ మరణం తర్వాత.. ఘోష్ ఏం చేశారు..? ముందుగా ఎవరిని సంప్రదించారు. తల్లిదండ్రులను దాదాపు మూడు గంటల పాటు ఎందుకు వేచి ఉండేలా చేశారు..ఇలాంటి ప్రశ్నలను సీబీఐ ఆధికారులు సంధించారు.దీంతో పాటు ఘటనానంతరం ఆస్పత్రిలోని అత్యవసర భవనంలో ని సెమినార్ హాల్‌కు సమీపంలో ఉన్న గదులను పునరుద్ధరించేందుకు ఎవరు ఆదేశించారని మాజీ ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించా రు. "నేరానికి ఏదైనా కుట్ర లేదా ముందస్తు ప్రణాళి క ఉందా? అని తెలుసుకో వడానికి ప్రయత్నిస్తు న్నామని సీబీఐ అధికారులు పేర్కొన్నారు.

## రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశమైంది. అభిషేక్ పరిచయ కార్యక్రమంతోపాటు, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించింది. రాష్ట్ర కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్దఎత్తున హాజరవుతారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీని ప్రతిపాదించిన వెంటనే ఆమోదించినందుకు అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పునర్విభజన చట్టం అమలులో అనేక రాజ్యాంగ, న్యాయపరమైన చిక్కులు, అవాంతరాలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. 2014 పునర్విభజన చట్టాన్ని పదేండ్లపాటు కేంద్రం అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై, చట్టసభలతోపాటు సుప్రీంకోర్టులో బలంగా వాదన వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే రాజ్యాంగ, న్యాయ కోవిదుడు అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలని అధిష్టానాన్ని కోరినట్టు తెలిపారు. అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో, న్యాయస్థానాల్లో ఆయన బలంగా వాదిస్తారని గుర్తు చేశారు. మాజీ ఎంపీ కేకే పెద్ద మనసుతో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారని తెలిపారు. కేకే రాజీనామాతో ఈ ఉప ఎన్నిక వచ్చిన సంగతి తెలిసిందే.

### అభిషేక్‌కు ఘనంగా స్వాగతం

రాజ్యసభ అభ్యర్థి హోదాలో అభిషేక్ మను సింఘ్వీ ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి మాజీ ఎంపీ కే కేశవరావు నివాసానికి వెళ్లారు. ఆయన్ను కేకే సాధరంగా ఆహ్వానించారు. ఆ తర్వాత ఆయన జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సాయంత్రం జరిగే శాసనసభాపక్ష సమావేశంలో తన రాజ్యసభ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. రేవంత్ దంపతులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఆయన భేటీ అయ్యారు.

## హైదరాబాద్ అభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎనలేనిది

(మొదటి తరువాయి)

సినీ రంగంలో కృష్ణంరాజు ఉన్నత స్థాయికి ఎదిగితే.. ఇప్పుడు ఆయన వారసుడు ప్రభాస్ హాలీవుడ్‌తో పోటీపడేలా రాణిస్తున్నారని ఉదహరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో బోసురాజు అత్యంత క్రియాశీల పాత్ర పోషించారని చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రాకపోయినా పార్టీ విజయం కోసం బోసురాజు కష్టపడి పనిచేశారని, అందుకే ఆయనకు రాహుల్ గాంధీ మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో క్షత్రియులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. క్షత్రియుల తరఫున శ్రీనివాసరాజును తమ ప్రభుత్వంలో సలహాదారుగా నియమించామని, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కో-చైర్మన్‌గా శ్రీనిరాజును నియమించామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని క్షత్రియులకు పిలుపునిచ్చారు. క్షత్రియభవన్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడంతోపాటు అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కర్ణాటక మంత్రి బోసురాజు, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీకి మరో 12 వేల కోట్లు ఇస్తాం

- రైతుల ఆందోళనతో మంత్రి బుజ్జగింపు ప్రకటన
- అర్హులందరికీ వర్తింపజేస్తామని పరకాలలో హామీ
- ఆగ్రహంగా ఉన్న అన్నదాతలను శాంతపరిచేందుకేనా?
- 100% పూర్తయినట్టు ఎలా చెప్పారని విపక్షాల ప్రశ్న




**తరంగాలు పరకాల,**

అధికారంలో కి రాగానే ఒకేసారి 2లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. రుణరైతులు 70లక్షల మంది ఉంటే.. మూడు విడతల్లో కేవలం 22 లక్షల మందికే రుణమాఫీ వర్తింపజేసి వందశాతం పూర్తిశామని చేతులు దులుపుకొన్నది. కేవలం 40శాతం మందికే రుణమాఫీ వర్తించగా, ఇంకా మాఫీ కాని లక్షలాది రైతుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవడం, ఇటు రైతులు కోపంతో రోడ్డెక్కి నిరసనలకు దిగడంతో వారిని శాంతపరిచేందుకు ఓ మంత్రివర్యులు తాజాగా మరో ప్రకటన చేశారు. త్వరలో రుణమాఫీ కోసం అదనంగా మరో 12 వేల కోట్లు మంజూరు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ భవనంలో అభివృద్ధి పనులు, డిగ్రీ కళాశాలకు ఆదివారం శంకుస్థాపన చేసిన సందర్భంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఇప్పటికే రుణమాఫీకి రూ.19 వేల కోట్లు మంజూరు చేశామని, అదనపు నిధు లు త్వరలో మంజూరు చేసి అర్హులందరికీ రుణమాఫీ వర్తించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అరకొరే రుణమాఫీ అయిందన్న విషయం పొంగులేటి ప్రకటనతో తేటతెల్లమైందని విపక్షాలు స్పష్టంచేస్తున్నాయి.

## ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి
# నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంజూరు

**-బ్యాంక్ మంజూరు కావటంతో మాజీ ఎన్ డి సి సి బీ చైర్మన్&టెస్కేబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన బీసు చందర్ గౌడ్**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)ఆదివారం రోజు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో బిఆరెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్&టెస్కేబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు(ఎం) మండల కేంద్రములో నూతనంగా నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.గొంగిడి మహేందర్ రెడ్డి నల్లగొండ జిల్లా పరిధిలో సహకార బ్యాంకులను పటిష్టం చేసి అభివృద్ధి పరిచిన ఘనత వారిది అని,ఆనాడు బిఆరెస్ పార్టీ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటూ రైతులకు ఎంతో మేలు చేస్తే,ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, పూర్తిగా రైతులను మోసం చేసిందని అన్నారు. 2లక్షల రుణమాఫీ అని చెప్పి ఇప్పటికి చాలా మంది రైతులకు ఋణాలు మాఫీ కానీ పరిస్థితులు ఉన్నాయి. రానున్న రోజుల్లో ఇచ్చిన హామీ ప్రకారం అందరకీ మాఫీ రాకపోతే పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రభుత్వంపైన ప్రతి గ్రామంలోను,మండల కేంద్రంలో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు కోరే భిక్షపతి, తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు లాగ్గాని రమేష్ గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు కోరే వెంకన్న,మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి , మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ అజ్జిముద్దీన్, నాయకులు నాతి రాజు గౌడ్,పరకాల నర్సయ్య గౌడ్ , మాద సత్తయ్య, బొడిగే వెంకటయ్య, అబ్బాసాయిలు, సోలిపురం ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## “లలిత జ్యువెలర్స్” 56వ శాఖ ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద



తరంగాలు కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ సుచిత్రలో నూతనంగా ఏర్పాటుచేసిన “లలితా జ్యువెలర్స్” ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ “బంగారు భవిష్యత్తుకు నమ్మకమైన పెట్టుబడి” బంగారమని జ్యువెలరీ రంగంలో అతి తక్కువ కాలంలో విశేష ఆదరణ పొందిన లలిత జ్యువెలర్స్ నేడు 56వ శాఖను ఏర్పాటు చేసినందుకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వ్యాపారం మరింత అభివృద్ధి చెంది దినదినాభివృద్ధి చెందాలన్నారు .ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, అనిల్,అజయ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దొడ్డి బుచ్చయ్య అకస్మాత్తు గా మృతి చెందగా వారి,యొక్క కుటుంబ సభ్యులకి,ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో మరణించిన వ్యక్తి కుటుంబానికి 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన
# మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్




తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం రోజు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ గడ్డమీది ముత్యాలమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## 'లలిత జ్యువెల్లర్స్'ప్రారంభోత్సవంలో
# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ తరంగాలు సుచిత్ర సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన లలిత జ్యువెల్లర్స్ 56 వ బ్రాంచ్ ని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.సుచిత్ర సర్కిల్ లో లలిత జ్యువెల్లర్స్ నూతన శాఖను ప్రారంభించడం సంతోషంగా ఉందని, ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బంగారాన్ని, వెండిని అందించాలని అన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లలిత జ్యువెల్లర్స్ ఎండి కిరణ్ ను శ్రీశైలం గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో లలిత జ్యువెల్లర్స్ ఎండి కిరణ్ , సినీ నిర్మాత బండ్ల గణేష్, కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, బుచ్చిరెడ్డి, బాలప్ప , కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , మోతె శ్రీనివాస్ యాదవ్, లలిత జ్యువెల్లర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పించిన
# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





తరంగాలు ,ఆలేరు ఆర్సీ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్మహారాజు జయంతి సందర్భంగా ఆదివారం రోజు యాదిగిరిగుట్ట పట్టణంలో, ఆలేరు పట్టణంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బహుజన చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట ఆలేరు పట్టణంలో నివాళులర్పించడం జరిగిందన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం,ఖిలా షాపూర్ గ్రామంలో ఆగస్టు 18& 1650 సంవత్సరంలో సగోని ధర్మన్న, సర్వమ్మలకు జన్మిచండన్నారు. పాపన్న ఏలాంటి వారసత్వ నాయకత్వం లేకున్నా బహుజన చక్రవర్తిగా వెలుగొందాడు.మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడని,పూలే కంటే ముందే సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికై,బహుజన సామ్రాజ్య స్థాపనకు కృషి చేశాడు. బహుజనులు ఏకమై పోరాడితే రాజాధికారం వస్తుందని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. 17వ శతాబ్దంలోనే సొంత సైన్యంతో దాడి చేసి దక్కన్ పీఠభూమిలో తొలి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వీరుడని కొనియడారూ. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట, ఆలేరు పట్టణాల మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు గౌడ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**-గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ని వలిగొండ మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పల్సం స్వామి మాట్లాడుతూ సర్వాయి పాపన్న 18 ఆగస్టు 1650 సంవత్సరంలో జనగామ జిల్లా కిలాసపూర్ గ్రామంలో జన్మించారు,పాపన్న అప్పటి మొగల్ పాలనలో అవహేళన లు దౌర్జన్యాలు సైనికులు చేసేవారు దానికి వ్యతిరేకంగా పాపన్న తన స్నేహితులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేశారు స్థానిక దొరలు జమీందారులు మొగల్ సైనికులపై పాపన్న సైన్యం దాడి చేశారు. అదేవిధంగా పాపన్న కిలాసపూర్ నుంచి భువనగిరి కోట జయించి గోల్కొండ కోటను పరిపాలించడం జరిగింది.పాపన్న చరిత్రలో నిలిచాడు అని అన్నారు. అదేవిధంగా సర్వాయి పాపన్న పేరును జనగామ జిల్లాకు పెట్టాలని ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహాన్ని పెట్టాలని అన్నారు.గీత కార్మికుల కోసం ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందరికీ ఇచ్చి ప్రమాదాల నుంచి కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పలుసం మత్స్యగిరి గౌడ్ ఉపాధ్యక్షుడు శ్రీను గౌడ్ కార్యదర్శి చంద్రమౌళి నాయకులు పల్సం పాండరి నరేందర్ రామచంద్రు మల్లయ్య రమేష్ నరసింహ యాదయ్య లింగస్వామి జగ్గయ్య స్వామి మల్లయ్య శ్రీను యాదయ్య విష్ణు వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో
# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



తరంగాలు, ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజు పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వధించినారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను
# ఆశీర్వధించిన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : ఆవుషపూర్ లో పి.పి.ఆర్ కన్వెన్షన్ లో ఆదివారం రోజు గొట్టిపర్తి రఘు గౌడ్ -సాయి ప్రియ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరూలను అశిర్వాదించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

తరంగాలు Tharangalu Daily News Paper

## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బోలుగుల నరసింహ అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందాడు,వారి కుటుంబానికి 5,000 ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని డిసిసిఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, జనరల్ సెక్రటరీ కోడితల కరుణాకర్, సుంకిశాల పరమేశ్,పోలెపాక నరసింహ, దమెర అంజయ్య, ముత్యాలు, జకిడి నర్సిరెడ్డి,కొప్పుల బాలరాజు, పోలపాకయాదయ, బండారు నరసింహ రెడ్డి, బుర్ర శ్రీశైలం, జినుకలమలేష్, రేఖ మచి,కసరబోయిన మహేష్,మధుసీను,కాదరినరేష్, రాజు, గణేష్, వేములఎట్టయ్య, రాజు, జినుకలగడ్డలనరసింహ మహేష్,వేముల చిన నరసింహ,రెబస్ నరేష్, జోలం సిద్ధయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అతదితరులు పాల్గొన్నారు.

## కలకత్తా అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**-సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
పశ్చిమబెంగాల్ కలకత్తా లో జూనియర్ వైద్యురాలు మౌమిత అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు పాల్గొని మాట్లాడుతూ మహిళల పై అత్యాచారాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటనలు జరిగినప్పుడు కఠినంగా వ్యవహరిస్తామని, కఠిన చట్టాలు తీసుకువస్తామని గంబిరమైన ప్రకటనలు చెయ్యడమే కానీ అమలులో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. యూపీ, ఢిల్లీ లో మహిళల అత్యాచారం చేసిన నిందితులకు బీజేపీ నాయకులు దండలు వేసి స్వాగతం పలకడం చూసిన ప్రజలు అత్యాచారం చేస్తే శిక్షలు పడవని, దానికి కొంతమంది రాజకీయ నాయకుల అండ ఉంటే సరిపోతుందని అభిప్రాయానికి రావడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. కలకత్తా లో కూడా అత్యాచారం చేసిన నిందితుల వెనుకాల పలుకుబడి లేక అధికారుల అండదండలు ఉండి ఉండవచ్చని అందుకే అత్యాచారం జరిగిన వారం రోజుల వరకు కేవలం ఒక్కరినే అరెస్టు చేశారని నిందితుడిని విచారణ పేరుతో కాలక్షేపం చెయ్యకుండా వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు కారణం అశీలీల చిత్రాలు, మందు, సమాజంలోమహిళ లపై చులకన భావం,శిక్ష నుంచి తప్పించుకోవచ్చనే భావన లాంటివి కారణం కాబట్టి ముందుగా వాటి పై ఆలోచించి కఠిన చర్యలతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) కార్యదర్శి హైమావతి, సత్యవతి లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం భేటి పడావో-భేటి బచావో అనే నినాదం ఇచ్చింది కానీ స్వయంగా కొంతమంది బీజేపీ నాయకులే అత్యాచారాలు చేసిన నిందితులను సన్మానం చెయ్యడం అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి ఎంపీ పదవులు ఇవ్వడం చేస్తూ బేటికో బీజేపీ సే బచావో అనే విదంగా మారిందని బీజేపీ కేవలం మత రాజకీయాలు చేయడానికే కానీ ప్రజల సమస్యలు బాగోగులు పట్టవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్, సీపీఐ నాయకులు కృష్ణ, సహదేవ్ రెడ్డి, చంద్రయ్య, ప్రభాకర్, ఏఐటీయూసీ నాయకులు రవి,సామెల్, రాము,యాదగిరి,ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు,మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు





**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదానం**

**తరంగాలు / పాలకుర్తి**
పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే పరమావధిగా, సేవా కార్యక్రమాలతో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల మన్ననలు పొందిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు హనుమాన్ల హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ లు పాల్గొని కేక్ కట్ చేసి ఝాన్సీ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఝాన్సీ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమం కోసం మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రసాద్ రెడ్డి, జయపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయి కృష్ణ, నలమాస రమేష్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, బైకాని ఐలేష్ యాదవ్, గాదెపాక భాస్కర్, మాదాసు హరీష్, బండిపెల్లి మనమ్మ, నాయకులు చిలువేరు కృష్ణమూర్తి, అనుముల మధుకర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సలీం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుజనులకు రాజ్యాధికార సాధనే పాపన్న గౌడ్ కు నిజమైన నివాలి

**-గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
బహుజనులు రాజ్యాధికారం సాధించినప్పుడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నిజమైన నివాలి అని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374 వ జయంతి వేడుకలను ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని రాంమూర్తి గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోకొండ లింగయ్య గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్,కొక్కొండ లక్ష్మీ నారాయణ గౌడ్, పాముల రాజు గౌడ్, తుర్కపల్లి సొసైటి అధ్యక్షుడు కొక్కొండ నరసిహ్మలు గౌడ్,పాముల నర్సింలు గౌడ్, తునికి కృష్ణ మూర్తి గౌడ్,బాగమ్మల శ్రీకాంత్ గౌడ్,కొక్కొండ పోచయ్య గౌడ్,డొంకెన కిష్టయ్య గౌడ్,కట్కూరి గణేష్ గౌడ్,పల్లె విఘ్నేష్ గౌడ్, పాముల జహంగీర్ గౌడ్, డొంకేన రాజు గౌడ్,దొంకెన వంశి గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి50 కిలోల బియ్యం అందచేత



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కేంద్రంలో గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన కొత్త లక్షమికి గౌటే లక్ష్మణ్ 50 కేజీల రైస్ అందజేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న మిత్రులు మాజి ఎంపిటిసి క్రిష్ణ కుతూరు లింగం చితల కిష్టయ్య చింతల దాస్ వరిమడ్ల కనకయ్య కొత్త కనకయ్య పెద్దోళ్ల ప్రభాకర్ గుర్రం శ్రవణ్ దోమల పండు గౌటే ప్రశాంత గౌటే కృష్ణ చెరుకు కరుణాకర్ పీర్లపల్లి భాను రాజు గౌట్ అరుణ్ దారుల నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 22 ఏళ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2002-03 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకరిని ఒకరు కలుసుకొని, ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమతో చదువుకున్న తోటి నలుగురు మిత్రులను కోల్పోవడం బాధాకరమని వారికోసం ఒక నిమిషం శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం చదువు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగరాజన్,బిక్షపతి, అంజయ్య,ఎండి అఫ్జల్, చక్రపాణి, వెంకటయ్య,రఘు విద్యార్థులు పల్లెర్ల మహేష్,బుగ్గ కేశనాగులు,తొండల సతీష్,బాలకృష్ణారెడ్డి, శ్రీను,మల్లేష్,ప్రవీణ్, రాజు,బి భాగ్యలక్ష్మి,బి పుష్ప,సత్యలక్ష్మి, కిషోర్,కిష్టయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ళలో సర్దార్ సర్వాయి పాపన్న, ధర్మ బిక్షం విగ్ర ఆవిష్కరణ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో ఆదివారం రోజు సర్దార్ సర్వాయి పాపన్న మరియు ధర్మ బిక్షం విగ్ర ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమంలో అతిథిగా విగ్రహాల దాత కప్పల సోమయ్య అలియాస్ పరిటాల రవి తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య మాజీ వైస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య గౌడ్ సంఘం అధ్యక్షుడు సుధాగాని మల్లేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు జాంగిర్ గౌడ్ కార్యదర్శి గణగాని శ్రీను గౌడ్ సిపిఐ జిల్లా నాయకుడు ఉప్పల ముత్యాలు టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ సంఘం నాయకులు ఎరుకల స్వామి గౌడ్ బూరుగు వెంకటేష్ గౌడ్ కప్పల నరసయ్య గౌడ్ సుధాగాని లక్ష్మయ్య గౌడ్ ఎరుకల ఉదయ్ కుమార్ గౌడ్ ఎరుకల పరశురాం గౌడ్ అర్జున్ గౌడ్ అంబాల శ్రీనాథ్ గౌడ్ వడ్లకొండ శ్రీను గౌడ్ కప్పల శశి కుమార్ గౌడ్ బుర్ర స్వామి గౌడ్ ఎరుకల అనిల్ కుమార్ గౌడ్ కప్పల వెంకన్న గౌడ్ భాష గౌడ్ గుండు సత్తయ్య గౌడ్ బుర్ర రాములు గౌడ్ సుధ గాని ఆగయ్య గౌడ్ సిపిఎం మండల నాయకులు రాములు మాజీ సర్పంచ్ ఉప్పల్ నరసింహ మాజీ సర్పంచ్ భాష బోయిన చంద్రమ్మ ఎల్లయ్య గడ్డం అశోక్ సందీప్ గౌడ్ జిత్తు గౌడ్ ఎరుకల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ చేయూత అందజేత





**-స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సాయం**
**-వైరా ఏసిపి రెహమాన్, వనమా విశ్వేశ్వర రావు ల చేతుల మీదుగా 1,20,000 సాయం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
బాల్యంలో తమ తో చదువుకున్న ఇద్దరు స్నేహితులు మృతి చెందటంతో వారి కుటుంబాలకు మధు ఠాగూర్ 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత అందించారు.అంతేకాక మానసిక సమస్యతో బాధపడుతున్న మరో స్నేహితునికి కూడా సాయం అందించారు. వైరాకు చెందిన తల్లపురెడ్డి కొండారెడ్డి కుటుంబానికి 50వేలు రూపాయలు వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన మానసిక సమస్యతో బాధపడుతున్న లింగాల ప్రసాద్ కు 40వేలు, అంతేకాక వైరాకు చెందిన సూ తకాని రజినీకాంత్ కుటుంబానికి 30వేలు ఆర్థిక సాయం వైరా ఏసీపి రెహమాన్ వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ల చేతుల మీదుగా ఆయా కుటుంబాలకు నగదు సాయం అందించారు.. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ చనిపోయిన మిత్రులకు సైతం గుర్తుపెట్టుకుని వారి కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించడం ఎంతో అభినందనీయమని మధు ఠాగూర్ విద్యాలయం 1997-98 బ్యాచ్ విద్యార్థులను వారు అభినందించారు. స్నేహితులంతా ఒకే కుటుంబంగా మారి ఇటువంటి సేవ దృక్పథం అలవర్చుకోవడం ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మిట్టపల్లి కిరణ్ కుమార్, నందిగామ మనోహర్, సముద్రాల మురళీకృష్ణ, బట్టు నరసింహారావు సింగు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వేడుకలు




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ తొలి రాజుబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలు ఘనంగానిర్వహించారుముందుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి,గౌడ సంఘం అధ్యక్షులు కొండూరు అజయ్ గౌడ్ పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగానివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ గౌడ్,గౌడ సంఘం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్,పబ్బు సురేందర్ గౌడ్,బత్తిని సహదేవ్ గౌడ్,డైరెక్టర్లు పబ్బు స్వామి గౌడ్, మునుకుంట్ల ధనంజయ గౌడ్, మారగోనిసత్యనారాయణ,కొండూరు వెంకటేశం,కొండూరు సాయి గౌడ్,కొండూరు సత్తయ్య,రాగిరుసత్యనారాయణబత్తిని పెద్ద నగేష్,పాలగోని నరేష్,పబ్బు నాని,బత్తిని పెద్ద సత్యనారాయణ,పబ్బు మల్లేశం,బత్తినిరవీందర్, బత్తిని సైదులు,పబ్బు సుధాకర్,పబ్బు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్ పైన జరిగిన ఘటనకీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని కూరేళ్ల గ్రామంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ ఆదివారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోల్ కతాలో గల ఆర్ జి కార్ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యురాలు డాక్టర్ మౌమిత పైన జరిగిన ఘటనకి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరుపున సంతాపం ప్రకటిస్తూ నిందితులు ఎంత మంది ఉన్న వారు ఏ స్థాయిలో ఉన్న ప్రభుత్వం మాత్రం విడిచిపెట్టొద్దు అని విజ్ఞప్తి చేశారు . కనిపించే దేవుళ్ళు డాక్టర్లు అంటారు కాని ఆ దేవుళ్లకే రక్షణ లేకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు . వైద్యుల జోలికి రాకుండా కొత్త చట్టాలు తీసుకొని రావాలని కోరారు . కొంచెం కూడా కనికరం మానవత్వం లేకుండా వారి పైశాచిక ఆనందం కోసం డాక్టర్ మౌమిత ని అత్యాచారం , హత్య చేసిన నిందితులకు మరణశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు . చనిపోయిన జూనియర్ వైద్యురాలికి అండగా నిలిచిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు . ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి పిలుపుకి మా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరుపున వారికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు . కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జూనియర్ వైద్యురాలి ఘటనపై స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు .

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బండ్రు శోభరాణి





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభరాణి ఆదివారం రోజున రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం సాయిరెడ్డి గూడెంకి చెందిన కొంగల్లి మహేష్ కురుమ తమ్ముడు రాఘవేందర్ కురుమ-శివాణి వివాహానికీ హాజరైనారు అనంతరం మేడ్చల్ జిల్లా ఘటకేసర్ మండలం ఔషాపూర్ పిపిఆర్ కన్వెన్షన్ హాలులో జరిగిన గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్ భాగ్యమ్మ కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

## బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడపలో బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మోత్కూర్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మెంట నగేష్ వారితో పాటు మెంట స్వామి సుంకిశాల యాదగిరి మేడి నవీన్ మెంట నరసింహ ఎండీ మోయిస్ మేడి వినయ్ దేశపాక శివ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప కామరతి మహంకాళి దేవతలకు బోనాలు




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజున బీరప్ప దేవునికి కామరాతికి మహంకాళి అమ్మకు బుగ్గ భూషణ్ కు బుగ్గ పోచమ్మ దేవుళ్లకు మరియు ముత్యాలమ్మకు కురుమ కులస్తులు ఘనంగా దేవాది దేవతలకు నైవిద్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప అక్క మహంకాళిలకు బోనాలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో ఆదివారం రోజు బీరప్ప అక్క మహంకాళి దేవికి గోల్లా కురుమలతోపాటుగా గ్రామ ప్రజలు ఘనంగా బోనాలను సమర్పించారు. ఈ బోనాల పండుగలో కురుమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన అద్భుత రాఖీ సోదరికి అంకితం



**తరంగాలు గజ్వేల్**
రాఖీ పౌర్ణమి సందర్భంగా రామకోటి రామరాజు తన అక్కకోసం కంటికి కనిపించని అరుదైన చిన్న పదిపైసలు 1988 నాటి నాణాలు సేకరించి వెయ్యికి పైగా ఉపయోగించి 10అడుగుల భారీ రాఖీ చిత్రాన్ని అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన అక్కకు అంకితమిచ్చిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్న చెల్లెలు, అక్క తమ్ముడు జరుపుకునే మహాత్తరమైన పండుగ రాఖీ పండగ అన్నారు. మా అక్క జ్ఞాపకాలు నాలో పదిల పర్చుకొని నాలో ఉన్న కళకు పదును పెట్టి మా అక్క రాఖీ కట్టిన చేతితోనే ఈ అద్భుత రాఖీ చిత్రాన్ని రూపొందించి మా అక్క సంధ్యారాణికి అంకితమిచ్చానని తెలిపాడు. తను లేకపోయినా తన జ్ఞాపకలు మనసులో పదిలంగా దాచుకున్నానని రామకోటి రామరాజు తెలిపారు.

## భాజాపా పార్టీ ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక మండల పార్టీ కార్యాలయంలో మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ఉత్సవాల్లో భాగంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య గౌడు,అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడిగే ఆనంద్,గీత సెల్ జిల్లా కోకన్వీనర్ పోలు నాగయ్య,బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రావుల పద్మా రెడ్డి,గంగ దారి దయాకర్,మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఎలిమినేటివెంకటేశం,ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రేగూరి అమరేందర్,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్,కీర్తి వెంకటేశం,రేగు శ్రీధర్,పాతకోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇరు కుటుంబాలను పరామర్శించిన బూడిద బిక్షమయ్య గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం రోజు రాజపేట బి అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ సోదరుడు సట్టు కనకేష్ అంతిమయాత్రలో పాల్గొన్న అనంతరం బొమ్మలరామారం మండలంలో ఇటీవల రాజీరెడ్డి అమ్మమ్మ మరణించడంతో వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు.వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఆగస్టు 20న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**-పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి**




**తరంగాలు/ఖమ్మంజిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 20న మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. పర్యటనలో భాగంగా తొలుత పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో పబ్లిక్ హెల్త్ సెంటర్ ను, అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి కార్యకలాపాలపై జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# ప్రజల మనిషి పాడి దామోదర్ రెడ్డి

**-త్వరలో దామోదర్ రెడ్డి స్మారక క్రీడలు.**

**-జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి**



**పినపాక /తరంగాలు**
ప్రజల మనిషి పాడి దామోదర్ రెడ్డి అని ఆయన మృతి తీరని లోటు అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా సరిహద్దు గ్రామం టి కొత్తగూడెంలో జరిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాడి దామోదర్ రెడ్డి సంతాప సభలో సాంబశివరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ పాడి దామోదర్ రెడ్డి పినపాక మంగపేట మండలాలకు సుపరిచితుడని టీ కొత్తగూడెం ఆకినేపల్లి మల్లారం జంట గ్రామాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మర్చిపోలేనిదని అన్నారు దామోదర్ రెడ్డి అకాల మరణం అభిమానులను శోకసంద్రంలో ముంచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు త్వరలోనే పాడి దామోదర్ రెడ్డి పేరిట స్మారక క్రీడా పోటీలు నిర్వహించి విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తామని సాంబశివరెడ్డి ప్రకటించారు అనంతరం పాడి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఒక నిమిషం పాటు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి తిరుపతయ్య గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామనాథం బోడ రమేష్ నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి నాగిరెడ్డి మైత్రి గ్రూప్స్ చైర్మన్ మైత్రి వెంకటరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ముక్కు సాంబిరెడ్డి పాడి హేమంత రెడ్డి నేలపట్ల శేషారెడ్డి కన్నెగంటి దుర్గాప్రసాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంగళ బుచ్చిరెడ్డి కందుల రమణారెడ్డి అప్పినబోయిన నరసింహారావు పయ్యావుల నరసింహారావు ఆంధ్రు ముద్దుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్ టెల్స్ పార్క్ ఈ ప్రాంత ప్రజలకు చాలా అవసరం

**-మంత్రి పొంగులేటి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ప్రధానగా ముఖ్యమైన అంశాలు విశ్లేషించుకున్నామని, పరకాలకు సంబంధించిన విషయంపై హైదరాబాదులో మాట్లాడనున్నామన్నారు. టెక్స్ టైల్ పార్క్ ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఉపయోగ పడుతుందని, టెక్స్ టైల్ పార్క్ విషయంలో గత ప్రభుత్వాలు మాటలకే పరిమితం చేసిందన్నారు. గతంలో వరంగల్ కు వచ్చిన ముఖ్యమంత్రి టెక్స్ టైల్ పార్క్ ను ఈ దేశంలో కాదు, ప్రపంచ దేశంలకే రోల్ మోడల్ గా చేయాలని ఉందని, ముఖ్యమంత్రి కొరియా వెళ్లినపుడు టెక్స్ టైల్ పార్క్ గురించి అనేక విషయాలు మాట్లాడారన్నారు.రానున్న రోజుల్లో టెక్ టైల్ పార్క్ కి పెద్ద కంపెనీలు రావడానికి సుముఖంగా ఉన్నారని,




ప్రజలు పక్షపతికి గా ఉండేది ఈ ప్రభుత్వమన్నారు.మంత్రి పొంగులేటి. వైఎస్ జల యజ్ఞంలో భాగంగా, కొనేమాకుల రాబోయే కొద్ది రోజుల్లో తప్పకుండా ఓపెన్ చేస్తాం,ఆ ప్రాంత ప్రజలు ఉపయోగపడుతుందని, నెల రోజుల్లో లోప్ నూతన హాస్పిటల్ మొదటి ఫ్లోర్ ప్రారంభించి, పాత హాస్పిటల్ షిఫ్ట్ చేస్తామన్నారు.అంతేకాకుండా..మున్సిప ల్ పరిదిలో డ్రెయిన్, లోపం తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.. గత ప్రభుత్వం 4 కోట్ల తో మొక్కుబడిగా పనీ చేసింది.పరకాలలో డ్రైయిన్ సమస్యలు లేకుండా చేస్తాం ప్రతి ఇంటికి కొబ్బరి నీళు ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం మిషన్ భగీరథ బాగోతం బయటపడింది అన్నారు.ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీరు ఇవ్వాలని ఈ ప్రభు త్వం నిర్ణయం.. మాటలతో కాకుండా,ధనిక రాష్ట్రం అని కాకుండా, అభివృది, సంక్షే మాన్ని దృష్టిలో ఉంచుకుని పని చేస్తున్నాం.ప్రజలు కిచ్చిన మాట ప్రకారం 2 లక్షలు వరకు రుణ మాఫీ చేసినం. ఇప్పటి వరకు 19 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యింది. ప్రధాన ప్రతి పక్షంగా ఉన్న నాయకులు కొంత మంది నీ రెచ్చగొడుతున్నరు.. రానున్న రోజుల్లో అర్హులైన రైతులకు 12 వేల కోట్లు అందిస్తాం,ఇది ఇందిరమ్మ రాజ్యం,ఎన్నికల ముందు జాబ్ క్యాలెండరు మాట ఇచ్చి నెరవేర్చుకున్నం,అసెంబ్లీ లో విడుదల చేసినం, మాటలతో కాకుండా మౌలిక వసతుల విషయంలో ఈ ప్రభుత్వం సదుపాయాలు అందిస్తుందనీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఘనంగా జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**-బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పగడాల నాగరాజు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
బహుజనులకు రాజ్యాధికారం కోసం మొగలు రాజులను చీల్చి,చెండాడి,వాళ్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి గోల్కొండ కోటను ఏలిన యుద్ధ వీరుడు 12 మంది సైన్యంతో ఏర్పాటైన తన ప్రస్థానం అంచలంచలుగా 12 వేల మంది సైన్యాన్ని తయారు చేసిన గొప్ప వీరుడు మహనీయుడు బహుజన బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ అద్వర్యంలో ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ దగ్గర వున్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆ మహానుభావుడిని స్మరించుకున్నారు.ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చెర్మన్ కూరాకుల నాగభూషణం, గుండాల కృష్ణ ,మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ కుమార్, బిచ్చాల తిరుమలరావు ,అమరాగాని వెంకన్న,డోకుపర్తి సుబ్బారావు,మేకల సుగుణారావు, షకీనా, నిరోష,గౌతంబాబా,పొదిల నాగరాజు, ఉస్మాన్, దానయ్య, ముందటి కృష్ణారావు ,కోటి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు



**పిమపాక /తరంగాలు**
తోగ్గూడెం పంచాయతీ గోపాలరావుపేట గ్రామం లో భారత జాతి ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పొన్నం వీరయ్య సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ పాపన్న తన 12 మంది మిత్రులతో సైన్యాన్ని 12,000 మంది వరకు విస్తరింప చేసి కొడితే గోల్కొండనే కొట్టాలి అనే నినాదంతో గోల్కొండ కోట పై దండయాత్ర చేసి గోల్కొండపై జెండా మోపిన తొలి బహుజన చక్రవర్తిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. గోల్కొండను స్వతంత్ర స్వతంత్ర రాజ్యాంగ ప్రకటించారన తొలి తెలుగు బహుజన చక్రవర్తిగా గోల్కొండ ను పరిపాలించిన గౌడ జాతి ముద్దుబిడ్డ అని అన్నారు. ఆయన యొక్క జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈరోజు ఆయన 374 వ జయంతి వేడుకలను గోపాలరావుపేట గౌడ సంఘీయుల ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందంగా ఉంది అన్నారు.ఈ కార్యాక్రమంలో కొంపెల్లి పెద్ద నాగేశ్వరరావు, జలగం కనకయ్య,డొంకెన సాంబశివరావు, కొంపెల్లి మల్లేష్,కొంపెల్లి నాగన్న, రేసు రాములు, కొంపెల్లి వెంకటయ్య ,కొంపెల్లి సునీల్,జలగం గోపయ్య, కొంపెల్లి నాగేశ్వరరావులు, జలగం అశోక్, కొంపెల్లి సంతోష్, రేసు కోటేశ్వరరావు, రవి, తదితరులు పాల్గొన్నారు.


# రెండవసారి బిజెపి జిల్లా కార్యధర్శిగా మొలుగూరి శ్రీనివాస్



**తరంగాలు /సంగెం**
భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా సంగెం మండలం నార్లవాయి గ్రామనికి చేందిన మొలుగూరి శ్రీనివాస్ (ఛౌకీధార్) నియమించిన భారతీయ జనతాపార్తీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అధ్యక్షులు గంట రవికుమార్ కి హృధయ పూర్వక ధన్యవధాలు నాకు ఈ పధవి రావడానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ రాష్టకార్యవర్గ సభ్యులు హుజురాబాధ్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయ చంధర్ రేడ్డి భారతీయ జనతా పార్తీ పరకాల నియోజకవర్గం కంటేస్టెడ్ ఏమ్మెల్యే డాక్టర్ పగడాల కాళి ప్రసాద్ రావు కృతజ్ఞతలు ధన్యవధాలు తేలీజేస్తున్నాను నా మీద నమ్మకంతో నాకు ?ఈ పదవి ఇచ్చినందుకు భారతీయ పార్టీ స్థానిక సంస్థ ఏన్నికల్లో గేలుపే లక్షంగా పనిచేస్తు క్యాడర్ తయారు చేస్తు పార్టీని ముందుకు తీసుకువేళ్తాను కేంద్రంలో బిజెపి నరేంధ్ర మోధీ ప్రభుత్వం ప్రవేశ పేట్టిన ప్రజా సంక్షేమ పథాకలను ప్రజల్లో తీసుకుపోయి ప్రజలను చైతన్యపరుస్తాను పార్టీ సీధ్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తు పార్టీ సీధ్ధాంత కర్తలు శ్యామప్రసాధ్ ముఖర్జీ ధీన్ధయాళ్ ఉపాధ్యాయ ఆటల్ బిహారీ వాజ్ పేయ్. చేప్పిన ఏకత్మాక మానవత వాదం అంతోధయ సిధ్ధాంతం ధేశంలో నివసీస్తున్న చిట్ట చివరి వ్యక్తి కీ పలాలు అందలన్నదే భారతీయ జనతా పార్టీ సిధ్ధాంతం ప్రజలకోసం పని చేస్తు పార్టీ ముందుకు తీసుకేళుత్తు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను సైనికులవలే తయారు చేస్తాను నాకు సహకరించిన జిల్లా మండల నాయకు కార్యకర్తలకు బిజెపి కుటుంబ సభ్యులంధరికి పేరు పేరున కృతజ్ఞతలు తేలియజేస్తున్నాను.

# కార్యకర్తలకు అండగా పార్టీ ఎల్లప్పుడూ ఉంటుంది

**-భీమా చెక్కు అందచేసిన చల్లా ధర్మారెడ్డి**



**తరంగాలు /పరకాల :**
ఆత్మకూర్ మండలం అగ్రంపాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త నాంపెల్లి రవీందర్ కొన్ని నెలల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరు చేసిన రూ.2 లక్షల చెక్కును రవీందర్ కుటుంబసభ్యులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని వారి నివాసంలో అందచేశారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..పార్టీ కోసం పనిచేస్తూ ఏదైనా కారణంతో అకాల మరణం చెందితే ఆ కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దనే బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతి కార్యకర్తకు జీవిత భీమా చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తులో అభ్యున్నతి సాధించాలంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలి







**-వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో యువతకు 4కె పరుగు**
**-ఫోర్ కె రన్ లో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్,హన్మకొండ జిల్లా కలెక్టర్లు**

**తరంగ్గాలు /వరంగల్ జిల్లా బ్యూరో :**
యువత రాబోవు రోజుల్లో మరింత అభ్యున్నతి సాధించాలనుకుంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ యువత సూచించారు.యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు పదార్థాల నిర్మూలణ కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో యువతకు 4కె పరుగును నిర్వహించడం జరిగింది. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కళాశాలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులతో పాటు స్థానిక యువతి, యువకులు పాల్గోన్న ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు , వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డా. సత్య శారద, ప్రావీణ్య, ఎన్‌పిడిసిఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డి,జబర్దస్త్ ఫేం అదిరే అభి ముఖ్య అతిధులుగా పాల్గోన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గోన్న విధ్యార్థులు, ముఖ్య అతిధుల చేత మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు. అనంతరం వరంగల్ పోలీస్ పరేడ్ నుండి ప్రారంభమైన 4కె పరుగును ముఖ్య అతిధులు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి ప్రారంభమైన ఈ పరుగును అదాలత్ సెంటర్ వరకు తిరిగి అక్కడి నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ వరకు కొనసాగింది. చివరగా ఈ పరుగులో యువతి, యువకుల విభాగాల్లో మొదటగా వచ్చిన ముగ్గురికి ముఖ్య అతిధుల చేతుల మీదుగా నగదు పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ పరుగులో పాల్గోన్న విద్యార్థులు,యువతియువకులను ఉద్యేశిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలపై వ్యతిరేకంగా యువత ముందుకు సాగాలనే లక్ష్యంతో ఈ పరుగును ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు దూరంగా వుండాలని, మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన నేరమవుతుందని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై వుందని, డ్రగ్స్ ఫ్రీ కమిషనరేట్ మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుయితే మత్తపదార్థాలకు దూరం వుండాలని, మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకోని మత్తుకు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు, మత్తు పదార్థాలను సేవించే వారిని తక్కువ చేసి చూడకుండా వారిని చేరదీసి మత్తు పదార్థాలక నుండి దూరం చేసేందుకు మనమందరం ప్రయత్నించాలని హనుమకొండ కలెక్టర్ తెలిపారు. ఎన్‌పిడిసిఎల్ చైర్మన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి మీ భవిష్యత్తును నాశనం చేసుకోద్దని తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్, రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐ, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ జాగృతి కళాబృందంతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన టెస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు



**హైదరాబాద్ :**
కొంపల్లి హైందవనీ మంత్రాన్ కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రొఫెషనల్ డైరక్టర్ మెట్టుపల్లి శ్రీనివాసులు రెడ్డి కుమారుడి వివాహ వేడుకకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు నూతన వధూవరు ఆశీర్వదించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధించాలి

**-టి ఎస్ ఎస్ ఏ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దామల సత్యం**



**తరంగాలు/ ఖమ్మం టౌన్/**
ఈరోజు టి ఎస్ ఎస్ ఏ మరియు పలువురు ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మం లోని ట్యాంక్బండ్ పై ఉన్నా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేసినారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతి అన్యాయాన్ని ఎదిరిస్తూ సమాజంలో జరుగుతున్న అన్యాయంపై తిరుగుబాటు చేస్తూ తిరుగుబాటు చేస్తూ మొగల్ రాజుల కాలంలో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి, పాపన్న గౌడ్ సర్వాయి పాపన్న పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ఈరోజు బహుజన కులాలు రాజ్యాధికారం కోసం ముందుకు సాగాలని ,ఈ సందర్భంగా తెలియజేశారు, కార్యక్రమంలో, దామల సత్యం,తో పాటు అమరగని వెంకన్న గౌడ్, లింగాల రవికుమార్ ,శ్రీనివాస్ గౌడ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
ఐనవోలు మండలం, ఖమ్మం హైవేలోని ఏకశిల సి.బి.ఎస్.ఇ. అండ్ స్టేట్ స్కూల్స్ నందు విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏకశిల విద్యా సంస్థల చేర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, రక్షా బంధన్ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించి, ఇది కుల, మతాలకి అతీతంగా, సహృదయంతో జరుపుకునే పండుగని, రక్షా కట్టే ముందు నీకు నేను రక్ష, నాకు నీవు రక్ష, మనం ఈ దేశానికి రక్ష అంటూ ధరిత్రిపై ప్రమాణం చేసి, ప్రకృతిని, మానవాళిని మరియు ప్రత్యేకంగా మహిళా లోకాన్ని రక్షిస్తానని వాగ్దానం చేసి, ఆచరించే శ్రేష్టమైన పండుగ అని, అందరూ సోదరభావంతో కలిసి మెలిసి ఆనందంగా జీవించాలని, తోటి వారికి రక్షలు కట్టి, శుభాకాంక్షలు తెలియజేయాలన్నారు.అనంతరం ఉపాధ్యాయినిలు పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులకు రక్షలు కట్టగా, బాలికల చేత సుమారు రెండు వేల మందికి రక్షలు కట్టించి, ఆ తర్వాత దేశాన్ని రక్షించే సైనిక వేషధారణలో ఉన్న చిన్నారులకు రక్షలు కట్టి, సమస్త మానవాళిని కాపాడుతామని వాగ్దానం చేసి, ఆట, పాటలతో సాంస్కృతిక సంబరాలు జరిపారు. ఆ తర్వాత పాఠశాల విద్యార్థులు ఐనవోలు మండలంలోని కనక దుర్గ ఆశ్రమములోని వృద్ధులకు పండ్ల వితరణ చేశారు. సేవకులకు, వృద్ధులకు రక్షలు కట్టి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఐనవోలు పోలీస్ స్టేషన్లో విధుల్లో ఉన్న సబ్ ఇన్స్పెక్టర్,పోలీస్ సిబ్బందికి రక్షలు కట్టి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి. బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవి కిరణ్, స్టాఫ్ ఇన్ చార్జీలు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, రాకేశ్, అరుణ్ కుమార్, నరేశ్, కె రాజు, ప్రేమ్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రుణమాఫీ అంతా డొల్ల

**-రైతులను మోసంచేయడం కాంగ్రెస్ కు కొత్త కాదు..**
**-గ్రామ స్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేకరిస్తాం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.**



**తరంగాలు ప్రతినిధి /హన్మకొండ:**
రాష్ట్రంలో రుణమాఫీ అంతా డొల్ల అని..రైతులను మోసం చేయడం కాంగ్రెస్ కు కొత్త కాదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గ్రామస్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేకరించి కలెక్టర్లకు,రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శికి అందజేస్తామని ఒక ప్రకనలో తెలిపారు.రాష్ట్రంలో రుణమాఫీకి 47 లక్షల మంది రైతులకు రుణమాఫీ కావాలని ఎస్ఎల్బీసీ చెప్పింది.రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమవుతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు.రూ.31వేల కోట్లు అంటూ కేబినెట్ ఆమోదించిందని..రూ.26వేల కోట్లంటూ బడ్జెట్ ఆమోదించిందని.. చివరకు రూ.17వేల కోట్లతో రుణమాఫీ అన్నారన్నారు. కేవలం 22లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి వంద శాతం చేశామని మరోసారి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 25 లక్షల మంది రైతులకు ఎగనామం పెట్టి మోసంచేశారని అన్నారు.కనీసం 40శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు.ఒకవైపు రైతుబంధు రాక,పూర్తి స్థాయిలో రుణమాఫీ కాక పోవడంతో రైతులు అంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారని విచారం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఏనాడు ఇబ్బందులకు గురికాలేదన్నారు. గ్రామస్థాయిలో రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరిస్తామని.. వివరాలను జిల్లా కలెక్టర్లకు,రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శికి అందజేస్తామని అన్నారు.రుణమాఫీ విషయంలో పూటకోమాట చెప్తూ కాలం గడిపిన రేవంత్ రెడ్డి రైతు బంధు ఇవ్వాలనే విషయం రైతులకు గుర్తులేకుండా చేశారని అన్నారు.ఈ ప్రభుత్వం రైతులకు రైతుబంధు కింద ఇవ్వాల్సిన డబ్బులెన్ని,రుణమాఫి కింద ఇచ్చిన డబ్బులెన్ని అని రైతులు గమనించాలని కోరారు.మీటింగ్ లలో దేవుల్లపైన ఒట్లు వేసి రేవంత్‌రెడ్డి ప్రజలను, రైతులను మోసం చేసి.. హిందు, ముస్లిం, క్రిస్టియన్లు నమ్ముకున్న దేవుళ్లకు కూడా ద్రోహానికి పాల్పడ్డాడని మండిపడ్డారు. రేవంత్ పాపం ప్రజలకు శాపం కావద్దని ఆ దేవుళ్లను వేడుకుంటున్నా.పార్టీ ఆదేశాల మేరకు గ్రామ,మండల స్థాయి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు ఈ నెల 21 వ తేదీ నుండి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రుణమాఫీ కానీ రైతుల వివరాలు పార్టీ ఇచ్చిన ప్రొఫార్మాలో సేకరించాలని కోరారు.ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.ఇప్పటికైనా రైతులు గమనించి పార్టీలకు అతీతంగా రైతులంతా ఏకమయ్యి రేవంత్ రెడ్డి మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన

**-గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ**



**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**
నర్సింహులపేట మండల కేంద్రంలోని గ్రామానికి చెందిన, నాలుగు చెక్కులను డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ సూచన మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో రామకృష్ణ చెక్కులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది పేదల పాలిట వరమని వారు అన్నారు. ప్రజా సంక్షేమం ప్రజా పాలన ధ్యేయంగా ఇంటి వద్దకు వచ్చి పరిపాలన ఫలాలు అందిస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదగిరి, పొన్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శం

– పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

-వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద



**తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో:**
శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శమని,ఆయన ఆశయాలను కొనసాగించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డా సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్, నర్సంపేట ఆర్డీఓ కృష్ణవేణి, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని ఎ.పుష్పలత, గౌడ సంఘ నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, చిర్ర రాజు గౌడ్, డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్, గట్టు రమేష్ గౌడ్, కోలా రాజేష్ కుమార్ గౌడ్,అనంతల రమేష్ గౌడు, సుధాకర్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు

# పద్మశాలీల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి





**– ప్రత్యక్ష పద్దతిలో తొలిసారిగా నిర్వహిస్తున్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు**

**-అన్ని కులాలకు ఆదర్శంగా నిలుస్తున్న పద్మశాలి సంఘం ఎన్నికలు**

**-అఖిల భారత పద్మశాలి సంఘం మాజీ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:-**
పద్మశాలీల సంక్షేమానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాలని అఖిల భారత పద్మశాలి సంఘం మాజీ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం కోరారు. నామినేటెడ్ పద్దతిలో కాకుండా ప్రజాస్వామ్యయుతంగా వర్ధన్నపేటలోని శ్రీ అరబిందో పాఠశాలలో జరుగుతున్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో ఈగ మల్లేశం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఓటింగ్ సరళిని అడుగు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఓ కులసంఘానికి ప్రజాస్వామ్యబద్దంగా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం ఇదే తొలిసారి అని.. పద్మశాలి సంఘం ఎన్నికలు అన్నికులాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వారిలో సింహభాగం పద్మశాలీలేనని.. అందుకే రాచరికబాటలో( నామినేటెడ్) కాకుండా ప్రజాస్వామ్యయుతంగా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సరహకార సంఘాల చట్టాలకు లోబడి నిర్వహిస్తున్న రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల తర్వాత ఇదే పద్దతిలో అన్ని రాష్ట్రాల్లోనూ ఎన్నికలు నిర్వహించిన తర్వాత జాతీయ స్థాయిలో అధ్యక్ష ఎన్నిక నిర్వహించుకోవడం జరుగుతుందని వివరించారు. క్షేత్ర స్థాయిలో పద్మశాలీలను సంఘటితం చేసి..బలాబలాలను ప్రభుత్వాల ముందు ఉంచి..అన్ని రంగాల్లో పద్మశాలీలకు దక్కాల్సిన వాటా, హక్కులను సాధించుకునేందుకే ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలకు ఆర్థిక, రాజకీయ పరమైన ప్రయోజనాలు కల్పించి..పద్మశాలీలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మార్త సారంగపాణి, పెద్దూరి సంజీవరావు, పెద్దూరి రాజ్ కుమార్, పెద్దూరి ప్రభాకర్, పాశికంటి రామచంద్రం, అమృతం వెంకటాద్రి, ఆడెపు శ్రీనివాస్, ఆడెపు ప్రకాష్, వడిచెర్ల సాంబశివుడు, పసునూరి సంజీవ తదితరులు పాల్గొన్నారు.


# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
అదివారం బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశమందిరం లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొని పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి అనుసరణీయమని పేర్కొన్నారు. మహనీయుల త్యాగ నిరతి నేటి తరాల వారు తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ పోరాట తెగువ అసామాన్యమైనదని కొనియాడారు. మొఘల్ రాజుల కాలంలో దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న అన్నారు. పాపన్న గౌడ్ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసమాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని, ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అందరూ సమానులేననే భావన పెంపొందేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌడ కులాల వారికి తాటి బెల్లం తయారీకి, తాటి చెట్లు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా నాటుటకు, మహిళా శక్తి సంఘాల ద్వారా తాటి బెల్లం విక్రయాల గురించి మరియు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జీవిత చరిత్ర మన పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని, కులవృత్తిని ప్రోత్సాహకంగా సాగేందుకు పలు సూచనలు చేశారు. కాటమయ్య రక్ష పథకం ద్వారా గౌడ కులస్తులకు రక్షణ కిడ్స్ అందించడం మరియు శిక్షణఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా పరిపాలన అధికారి గన్యా, బండి రాజుగౌడ్, అందెం గంగరాజు , కె. గౌతమ్, ఆబ్కారి శాఖ టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ. గారు, జె. రమేష్, ఆబ్కారి శాఖ ఎస్.ఐ. , పాసిని వెంకన్నగౌడ్ , బి. రవి గౌడ్ , ఇజ్జగాని రవి గౌడ్ గారు, కొదుమురి సత్యనారాయణ గారు, శ్రీమతి బొర్రా జయమ్మ గారు, మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన మండల అధ్యక్షుడిగా రమేష్ నాయక్



**తరంగాలు న్యూస్ - నర్సింహులపేట**
సేవాలాల్ సేన నర్సింహులపేట మండల అధ్యక్షుడిగా గుగులోతు రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో నిర్వహించిన సేవాలాల్ సేన జిల్లా సదస్సులో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల పది శాతం రిజర్వేషన్ పెంపునకు సంబంధించిన జీవో నంబర్ 3కి ప్రభుత్వం వెంటనే చట్ట బద్ధత కల్పించాలని,గిరిజనులకు ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటుచేయాలని, నూతనంగా ఏర్పడిన గిరిజన పంచాయతీలనురెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు,మంత్రివర్గంలో గిరిజనులకు స్థానం కల్పించాలన్నారు.తన సేవలు గుర్తించి మండల అధ్యక్షుడుగా నియమించిన సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర కో కన్వీనర్ వెంకన్న నాయక్, జిల్లా అధ్యక్షులు నందులాల్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తరంగాలు ప్రతినిధి/ హనుమకొండ :**
బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఉడుతరపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.హనుమకొండ కలెక్టర్ కార్యాలయం నందు బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా పోరాట యోధుడి చిత్రపటానికి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,గౌడ సంఘం నాయకులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నన్ను ఆహ్వానించడం అలాగే గౌడ కులస్తులతో నాకు ఉన్న అనుబంధం చాలా గొప్పదన్నారు.అదేవిధంగా జనగామ జిల్లా పేరును సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.మన కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు వారి రక్షణ కోసం కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తానని అలాగే నా నియోజకవర్గంలో పలుచోట్ల నా సొంత నిధులతో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని పెట్టిచ్చేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.అనంతరం సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను వ్యాసరచన పోటీల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో అధికారులు సర్దార్ పాపన్న గౌడ్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని యాదగిరి గౌడ్, గోప అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్, గట్టు రమేష్ గౌడ్, టిపిసిసి లీగల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కూనూరు రంజిత్ గౌడ్, టిపిసిసి లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,బుర్ర శ్రీనివాస్ గౌడ్ తో పాటు గౌడ సంఘ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తరంగాలు న్యూస్- నర్సింహులపేట**
రామన్నగూడెం గ్రామంలో గ్రామపార్టీ అధ్యక్షులు ఎండి. మహబూబ్ ఖాన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న, ఆధర్వంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారంగా గ్రామంలో గొడుగు అరుణ కు సీఎంఆర్ చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేతమల వెంకన్న, అబ్బూరి అశోక్ రెడ్డి, గోల్ బొడక్క తండ పార్టీ అధ్యక్షులు నరేష్, దారిల్లి రమేష్, చుక్క ఎల్లయ్య, గులగట్టు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాటం నారి శక్తి
స్వాతంత్ర్య పోరాటం నారి శక్తి

సాఖీ:- ......
ఆంగ్లేయుల చెరను వీడ పోరాటము......
మేమున్నామని నడుము కట్టె నారి లోకము..

పల్లవి:-
గురుతు చేసు కుందాము ఆ నాటి కాలము..
అనాగరికపు అణచి వేత విషపు కల్పము..

1 చరణం..

స్వాతంత్ర బాధ్యత నీ ముందు ఉండగా
వెనకుండి నడిపింది మహిళేనురా.
సరిహద్దున దుష్టమూక నిలువరింపగా
 నిను దేశమాత కర్పించిన మహిళ గొప్ప రా.
అక్క,చెల్లి, ఆలి , తల్లి బంధమేదైనా
 భరతమాత బంది విడువ త్యాగధనులు రా.
దేశమాత దాస్య శృన?లాలను తెంప  మహిళలంతా
మినుగురులై సమిదలైరిరా.
 ఉగ్గు పాలతో నీకు ధైర్యము తాపి
పోరాటపటిమ నేర్పినది కన్నతల్లి రా. " గురుతు"

2 చరణం..
తిరుగుబాటు తలకెత్తుకున్న ఝుల్కర్బాయి
హజ్రత్ ఝూన్సీ,చిన్నమ్మ ను గుర్తు చేయరా..
ఉద్యమాల నలుదిక్కులెలుగెత్తి చాటగా
-సరోజిని నాయుడే మార్గదర్శి రా..
ఇంతి విద్య నే విశ్వానికి వెలుగుగా-
 సావిత్రిబాయి పూలెనే స్వాగతించరా..
ఉప్పు సత్యాగ్రహం - క్విట్ ఇండియా పోరు లో
 అరుణా అసఫ్ అలీ అడుగు జాడరా "గురుతు"

3 చరణం..
సైమాన్ గోబాకంటూ అంగ్లేయులకెదురేళ్లగా
,ఉషామెహతా ని మనం మరువద్దురా..
సమ సమాజ-సాధికారతకు కృషిచేసిన
మేడంకామాను మనం మరవద్దురా.. ..
జాతి పితకే వెన్నుదన్నుగా జతయి నడిచిన
కస్తూర్బాగాంధీ ను మరవద్దురా
ఛత్రపతి శివాజీ అడుగు ఖడ్గ పదునై చేతికందిన
జీజాబాయి శౌర్యాన్ని అసలే వీడొద్దు రా " గురుతు"

మాధవి లత
నేషనల్ హ్యూమన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్
Cell 9392913413



## మృతుల భౌతిక దేహాలకు
# టేస్కాబ్ ఛైర్మన్ నివాళి



**ప్రతినిధి/ వర్ధన్నపేట:**
ఐనవోలు మండలం ఒంటి మామిడి పల్లి గ్రామానికి చెందిన మజ్జిగ వెంకట నారాయణ, మజ్జిగ రంజిత్ శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.వీరి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా కూనూరు రంజిత్

**-అభినందనలు తెలిపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**



**తరంగాలు ప్రతినిధి /వరంగల్:**
హన్మకొండ జిల్లా న్యాయస్థానం లో న్యాయవాది గా ప్రాక్టీస్ చేస్తున్న కూనూరు రంజిత్ ను టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా నియమిస్తూ టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, రాష్ట్ర కన్వీనర్ ముద్దసిర్ అహ్మద్ ఖయ్యుమ్ ఆధ్వర్యంలో నియామక ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర కన్వీనర్కూనూరు రంజిత్ గతంలో విద్యార్థి నాయకుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, గత ప్రభుత్వంపై సామాజిక,న్యాయవాదుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసినందుకు, ప్రజాప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి అసెంబ్లీ ,ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పనిచేసి గెలిపిచడంలో క్రియశీలా పాత్రవహించినందుకు అభినందిస్తూ నన్ను రాష్ట్ర కన్వీనర్ గా నియమించినందుకు, కాంగ్రెస్ పార్టీని,లీగల్ సెల్ ను మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండ పాటిస్తానని,లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కి, సీఎం రేవంత్ రెడ్డికి ,మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ, ఎమ్మెల్యే నాగరాజు, నిమ్మని శేఖర్ రావు, కోట శ్రీనివాస్, సాయిని నరేందర్, పరసురాజ్ లకు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులకు, న్యాయవాదులకు కూనూరు రంజిత్ కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నూతన
# కమిటీలో వర్ధన్నపేట నాయకులకు చోటు







**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:**
స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నూతన కమిటీ ని జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆదివారం ప్రకటించారు.పార్టీ కోసం కష్టపడుతూ పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీలో ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా గంటా రవికుమార్ తెలియజేశారు. ఇందులో భాగంగా వర్ధన్నపేట నాయకులు కొండేటి సత్యం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, జడ సతీష్ జిల్లా కార్యదర్శిగా, కుందూరు మహేందర్ రెడ్డి ని జిల్లా అధికార ప్రతినిధిగా జిల్లా కమిటీలో స్థానం కల్పించినట్లు ప్రకటించారు. బీజేపీ వరంగల్ జిల్లా కమిటీ లో నూతనంగా ఎన్నికైన సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఖమ్మం జిల్లా బంజారా భవనములో అంగరంగ
# వైభవముగా తీజ్ పండుగ వేడుకలు





**తరంగాలు/పాలేరు ఆర్సీ :-**
గిరిజన సంప్రదాయ పండుగ తీజ్ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని జరుపుకునే పండుగ తీజ్ పెళ్లి కానీ ఆడపిల్లలు మట్టిలో విత్తనాలను నాటి భక్తిశ్రద్ధలతో 9 రోజులపాటు గిరిజన మహిళా మణులు ఆరాధిస్తారు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజిస్తారు ఈరోజు తీజ్ పండుగను ఎంతో సంతోషకరంగా ఆనందంగా భక్తిశ్రద్ధలతో ఖమ్మం జిల్లా కాలువ ఒడ్డు మున్నేరు వాగులో నిమజ్జనం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తీజ్ ఉత్సాహ కమిటీ జిల్లా అధ్యక్షులు శోభన్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్ గిరిజన రాష్ట్ర నాయకులు రామ్మూర్తి నాయక్ బిక్షపతి రాథోడ్ నాయక్ నరేష్ నాయక్ కిషన్ నాయక్ సురభి నాయక్ రాజ్ కుమార్ నాయక్ కోటి నాయక్ జంపా నాయక్ బాబులాల్ నాయక్ హలవత్ బిక్షం నాయక్ తదిరులు గిరిజన నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు
# నేతాజీ సుభాష్ చంద్రబోస్

**-కాంగ్రెస్ ఎస్సీ విభాగం మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్**



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:**
విప్లవత్మాకమైన ఆలోచనలతో భారతీయులలో స్వాతంత్ర జ్యోతిని వెలిగించిన విప్లవ వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కాంగ్రెస్ ఎస్సీ విభాగం మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్ కొనియాడారు.ఆదివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్బంగా వర్దన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మధుకర్ పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరలను గండగడలాడించి వారి కబంధ హస్తాల నుండి భారత మాతకు విముక్తి కలిగించేందుకు తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన గొప్ప వీరుడు నేతాజీ అని గుర్తు చేశారు.నేటి యువత నేతాజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య,మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి,పట్టణ అధ్యక్షులు చెరిపెల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే
# డిమాండ్లను నెరవేర్చుకోవాలి

**-మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్**



**తరంగాలు న్యూస్- నర్సింహులపేట**
ఐక్యతతోనే డిమాండ్లను నెరవేర్చుకోవచ్చని మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్ అన్నారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుని ఎన్నికలో భాగంగా ఓటు వేయడానికి నెల్లికుదురు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు.పనిచేసే వారికే పట్టం కట్టాలని పద్మశాలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే వ్యక్తిని గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొండబత్తిని జగదీశ్వర్, గ్రామ అధ్యక్షుడు మేకల యాకయ్య,ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్,పోప మండల అధ్యక్షుడు కొండబత్తిని రవికుమార్,పెండెం సూరయ్య, జంజిరాల నర్సయ్య,కొండబత్తిని సోమయ్య,మేక శ్రీనివాస్,చిలకమారి మహేష్,వెన్నం వెంకన్న,వెన్నం ప్రదీప్,కొండబత్తిని వెంకన్న,కొండబత్తిని రమేష్,మేకల సుధాకర్,కోట ఉమేష్,పెండెం వెంకన్న, కస్తూరి వెంకన్న, మేకల మల్లయ్య, చెన్న సాగర్ తదితరులు ఉన్నారు.



# ప్రభాస్ సరసన ఛాన్స్.. ఈ హీరోయిన్ బ్యాగ్రౌండ్ తెలుసా..?

ఇమాన్వీ.. గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్న పేరు. అంతేకాదు.. ఈ అమ్మాడికి ఒక్కరోజులోనే లక్ష మందికి పైగా ఫాలోవర్స్ పెరిగారు. ప్రస్తుతం కుర్రాళ్ల ఆరాధ్య దేవతగా మారిపోయింది ఇమాన్వీ. అవును.. ఇంతకీ ఎవరీ బ్యూటీ.. అనుకుంటున్నారా..? ఏకంగా ప్రభాస్ సరసన ఛాన్స్ కొట్టేసింది.ప్రభాస్ హీరోగా డైరెక్టర్ హను రాఘవపూడీ దర్శకత్వం వహించనున్న హిస్టారికల్ లవ్ స్టోరీ శనివారం అధికారికంగా పూజా కార్యక్రమాలతో లాంఛ్ అయిన సంగతి తెలిసింది ఇందులో మృణాల్ ఠాకూర్, అలియా భట్ హీరోయిన్స్ అనుకున్నారు.. కానీ అనుహ్యంగా ఇమాన్వీ పేరు తెరపైకి వచ్చింది. జకథానాయికగా తొలి సినిమాతో ప్రభాస్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది ఈ చిన్నది. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఇమాన్వీ అసలు పేరు ఇమాన్వీ ఇస్మాయిల్. కానీ ఇమాన్వీగానే అందరికీ తెలుసు. 1995లో ఢిల్లీలో పుట్టిన ఇమాన్వీ సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ పాపులర్ అయ్యింది.ఇమాన్వీ మంచి డ్యాన్సర్. వెస్ట్రన్ మాత్రమే కాదు.. భరతనాట్యం, కూచిపూడిలో ఆమెకు ప్రవేశముంది. విదేశాల్లో డ్యాన్సుల్లో శిక్షణ తీసుకుందట. సోషల్ మీడియాలో తెలుగు, హిందీ, తమిళంలోపాటు పలు భాషలకు చెందిన పాటలకు స్టెప్పులు వేస్తూ ఆ రీల్స్ ఇన్ స్టాలో పోస్ట్ చేసింది.అయితే ప్రభాస్ మూవీ ఓపెనింగ్ ఈవెంట్లో పాల్గొనడానికి ముందు ఇమాన్వీకి ఇన్ స్టాలో ఆరులక్షల ఇరవై వేల మంది వరకు ఫాలోవర్స్ ఉన్నారు.

ఓపెనింగ్ ఈవెంట్లో ప్రభాస్ తో దిగిన ఫోటోస్ వైరల్ కావడంతో ఇమాన్వీకి ఒక్కరోజులోనే దాదాపు లక్షకుపైగా ఫాలోవర్స్ పెరిగారు.



# అప్పుడు కన్నీళ్లు ఆగేవి కాదు.. ఏడుస్తూ ఇంటికి వెళ్లేదాన్ని

చిన్న సినిమాలతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక అనతికాలంలోనే టాప్ హీరోయిన్గా గుర్తింపు పొందింది. 'పుష్ప'తో నేషనల్ క్రష్గా ఎదిగింది. అయితే ఈ స్టేజీకి అంత ఈజీగా రాలేదని చెబుతున్నది ఈ కన్నడ సౌందర్యం. 'హీరోయిన్ అవకాశం కోసం ఎన్నో ఆడిషన్స్ ఇచ్చాను. సుమారు 25 వరకు ఆడిషన్స్కు వెళ్లానేమో! అన్నిటిలోనూ రిజెక్ట్ చేసేవారు. నా నటనపై వాళ్లకు ఎప్పుడూ అనుమానం ఉండేది. దాన్నే నేను తట్టుకోలేక పోయేదాన్ని. సెలెక్ట్ కాలేదని తెలిసిన తర్వాత కన్నీళ్లు ఆగేవి కాదు. ఏడుస్తూ ఇంటికి వెళ్లేదాన్ని. ఓ సినిమా కోసం చాలాసార్లు ఆడిషన్ చేశారు. చివరికి సెలెక్ట్ అయ్యాను. మూడు నెలలపాటు ఆ సినిమాకు సంబంధించిన వర్క్షాప్స్ జరిగాయి. ఇంత కష్టపడ్డ తర్వాత ఆ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయింది. ఇలా ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా. నన్ను నేను మెరుగుపర్చుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నా' అని చెప్పుకొచ్చింది రష్మిక. ప్రస్తుతం ఈ బ్యూటీ 'పుష్ప: ది రూల్', విక్కీ కౌశల్ నటిస్తున్న 'చవ్వా', సల్మాన్ ఖాన్ 'సికిందర్', శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కుబేర' సినిమాల్లో నటిస్తున్నది.

# బోల్డ్ మూవీతో టాలీవుడ్ లోకి రీఎంట్రీ ఇవ్వనున్న సన్నీలియోన్..



ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ ఆకట్టుకున్నాయి. అలాగే కొద్దిరోజుల క్రితం విడుదలైన టీజర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. క్రైమ్ సిండికేట్ గ్యాంగ్ గా ఏర్పడిన కొంతమంది మహిళలు ఎలా హత్యలకు పాల్పడ్డారు ? వారంతా కిల్లర్ గా మారడానికి కారణాలు ఏమిటి ? తమకు అడ్డొచ్చిన వారిని కిరాతంగా ఎలా చంపారు అనే విషయాలను బోల్డ్, క్రైమ్ అంశాలను ఆధారంగా చేసుకుని ఈ చిత్రాన్ని రూపొందించినట్లు టీజర్ చూస్తుంటే అర్థమవుతుంది. ఈ మూవీలో జాకీ ష్రాఫ్, ప్రియమణి, సన్నిలియోన్, సారా నటన హైలెట్ గా ఉండనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ బోల్డ్ క్రైమ్ థ్రిల్లర్ మూవీని హిందీతోపాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రానికి డ్రమ్స్ శివమణి మ్యూజిక్ అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాను మొత్తం ఐదు భాషలలో రిలీజ్ చేసేందుకు సన్నహాలు చేస్తున్నారు మేకర్స్. సన్ని లియోన్ తెలుగులో మంచు మనోజ్ కరెంట్ తీగలో గెస్ట్ రోల్ చేసింది. మంచు విష్ణు జిన్నా నెగిటివ్ షేడ్స్ తో కూడిన క్యారెక్టర్ లో కనిపించింది. అలాగే గరుడవేగతోపాటు మరికొన్ని సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేసింది. బాలీవుడ్ లో బోల్డ్ రోల్స్ పాపులర్ అయిన సన్నీకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు. చాలా కాలం తర్వాత ఇప్పుడు క్యూజీ సినిమాతో తెలుగు అడియన్స్ ముందుకు రాబోతుంది. బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ టాలీవుడ్ ఇండస్ట్రీలోకి రీంట్రీ ఇవ్వబోతుంది. రెండేళ్ల తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తోంది ఈ బ్యూటీ. బోల్డ్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు క్యూజీ (కొటేషన్ గ్యాంగ్) టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో సారా, ప్రియమణి, సారా అర్జున్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. కీలకపాత్రలో సన్నీ లియోన్ కనిపించనుంది. అలాగే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు జాకీ ష్రాఫ్ కనిపించబోతున్నాడు. వివేక్ కుమార్ కన్నన్ దర్శకత్వం వహిస్తున్నారు. క్యూజీ సినిమాను తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రాన్ని రుషికేశ్వర్ ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మాత వేణుగోపాల్ నిర్మిస్తున్నారు.




# సుడిగాలి సుధీర్ 'గోట్' నుంచి సెకండ్ సింగిల్ రిలీజ్

ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం (గోట్) అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తుంది. ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రస్తుతం చిత్రం చిత్రీకరణ దశలో వుంది. కాగా ఇటీవల ఈచిత్రం నుంచి విడుదలైన అయ్యో పాపం సారూ.. అనే ఓ బ్యూటిఫుల్ లిరికల్ వీడియో చార్ట్బస్టర్గా నిలిచి శ్రోతలను విపరీతంగా ఆకట్టుకుంది. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి హీరో ఇంట్రడక్షన్ సాంగ్గా.. హీరో క్యారెక్టర్ గురించి చెప్పే 'బాసే హే నీలా వుండే లక్కు మాకే లేదురా.. సెలబ్రిటీ నీకన్న ఎవడురా' అనే లిరికల్ వీడియో సాంగ్ను విడుదల చేశారు చిత్ర యూనిట్. ప్రముఖ గీత రచయిత కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించిన ఈ పాటకు లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. హీరో సుధీర్పై చిత్రీకరించిన ఈ పాటను ఇటీవల పుష్ప.. పుష్ప.. పుష్పరాజ్ అంటూ పుష్ప–2లోని టైటిల్ సాంగ్ని పాడి పాపులరైన దీపక్ బ్లూ ఈ పాటను ఆలపించడం విశేషం. కొరియోగ్రాఫర్ జీతు మాస్టర్ ఈ పాటకు డ్యాన్స్ మూమెంట్స్ను అందించారు. వినసొంపైన బాణీలతో, క్యాచీ పదాలతో అందర్ని ఆకట్టుకునే విధంగా వుంది. ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఎనభై శాతం షూటింగ్ పూర్తయింది. టాకీ పార్ట్ దాదాపు పూర్తిచేసుకున్నాం. యాక్షన్ ఏపిసోడ్స్, రెండు పాటల చిత్రీకరణ బ్యాలెన్స్ వుంది. త్వరలో వాటిని కూడా చిత్రీకరిస్తాం. టెక్నికల్గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, డీఓపీ: రసూల్ ఎల్లోర్, ఎడిటర్: కె.విజయవర్ధన్, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, రచయిత: ఫణికృష్ణ సిరికి, కో ప్రొడ్యూసర్: రవీంద్ర రెడ్డి.ఎన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ, రైటర్: ఫణిక్రిష్ణ సిరికిరి, ప్రొడక్షన్ కంట్రోలర్: వీఎన్ రావు, ఫైట్స్: రాబిన్సుబ్బు.

# ఆసుపత్రిలో చేరిన మోహన్ లాల్.. ఆందోళనలో ఫ్యాన్స్



మలయాళ స్టార్ నటుడు మోహన్ లాల్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ఆయన కొచ్చిలోని అమృత ఆసుపత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆసుపత్రి అధికారులే స్వయంగా వెల్లడించారు. వైరల్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్తో బాధపడుతున్న మోహన్ లాల్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేవరకు 5 రోజుల పాటు రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించారు. సినిమా షూటింగ్లకు కొన్నిరోజులు విరామం ఇవ్వడంతో పాటు ప్రశాంతమైన వాతావరణంలో తిరగాలని వైద్యులు తెలిపారు. ఇక మోహన్లాల్ ఆస్పత్రిలో చేరినట్లు వార్త తెలుసుకున్న ఆయన అభిమానులు ఆందోళనకు గురవడంతో పాటు ఆసుపత్రికి తరలివచ్చారు. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**